ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9963891967



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం, ఏప్రిల్ 3, 2026 పేజీలు : 10


# ప్రజల భాగస్వామ్యం కోసం గ్రామసభ

## 99 రోజుల ప్రణాళిక లో భాగంగా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



రామారెడ్డి ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి)

రామరెడ్డి మండలం రంగం పేట గ్రామం లో ఏర్పాటు చేసిన గ్రామసభ లో పాల్గొని జయజయ హే గీతం తో ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.కామారెడ్డి జిల్లా గురువారం

మొదటి రోజు విజయవంతంగా ప్రారంభమైన గ్రామసభ, కామారెడ్డి జిల్లా రామిరెడ్డి మండలం రంగం పేట గ్రామం లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ఈ రోజు నుండి ప్రారంభమైన గ్రామసభ కార్యక్రమం లో జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ముందుగా జయజయ హే తెలంగాణ రాష్ట్ర గీతం తో గ్రామ సభ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ పథకాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి గారి సందేశాన్ని సర్పంచ్ వినిపించారు.

ఈ సందర్భంగా గ్రామంలో అమలవుతున్న పథకాల వివరాలు , లబ్ధిదారుల సంఖ్యను ప్రకటించారు:

రైతు భరోసా పథకం కింద -- 342 మంది రైతులు

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద -- 11 మంది లబ్ధిదారులు

గృహ జ్యోతి పథకం కింద -- 167 మంది,సన్న రకం వడ్ల కొనుగోలు బోనస్ కింద -- లబ్ధిదారులు లేరు

## హనుమాన్ జయంతి శోభాయాత్రకు

# పటిష్ట బందోబస్తు

### - సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ

### -పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య



# శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలి

-హనుమాన్ జయంతి శోభాయాత్ర

- పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ

-శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలి

- జిల్లా ఎస్పి యం.రాజేష్ చంద్ర



# నాగిరెడ్డిపేట్ మండలంలో గ్రామ సభలు





**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్2(ప్రజాజ్యోతి);**

నాగిరెడ్డిపేట్ మండలంలోని గ్రామపంచాయతీల్లో 99 రోజుల ప్రజా ప్రణాళికలో భాగంగా గురువారం గ్రామసభలు నిర్వహించారు. గ్రామాలకు రెండున్నర ఏళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతో ముద్రించిన కరపత్రాలను సభకు హాజరైన ప్రజలకు అందజేశారు. మండలంలోని 27 గ్రామ పంచాయతీల్లో గ్రామ సర్పంచ్ ల అధ్యక్షతన, ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో ఈ గ్రామ సభలు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న వివిధ ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను గ్రామ సభల్లో అధికారులు ప్రజలకు వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ సమస్యల పైన చర్చించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయా శాఖల అధికారులు తెలిపారు. గ్రామ సభల్లో ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, గ్రామసభ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**పోలీస్ బందోబస్తు మధ్య గ్రామ సభలు.**

మండలంలోని అక్కంపల్లి, బెజ్గం చెరువు తండా లో పోలీస్ బందోబస్తు మధ్య అధికారులు గురువారం గ్రామ సభలు నిర్వహించారు. రెండు గ్రామాల్లో పంచాయతీ భవన నిర్మాణం స్థలం విషయంలో వివాదం తలెత్తి ఘర్షణకు దారితీసింది.దింతో గ్రామ సభలు పోలీస్ బందోబస్తు మధ్య నిర్వహించారు.

# హనుమాన్ జయంతి శోభాయాత్రకు పటిష్ట బందోబస్తు

**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 2 (ప్రజాజ్యోతి)**

నిజామాబాద్‌లో గురువారం నిర్వహించిన హనుమాన్ జయంతి శోభాయాత్ర సందర్భంగా పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. ఈ ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య స్వయంగా పర్యవేక్షించారు.పోలీస్ కమాండ్ కంట్రోల్ హాల్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా శోభాయాత్రను నిశితంగా గమనించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... శోభాయాత్రలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అవసరమైన చోట్ల ట్రాఫిక్ డైవర్షన్‌లు అమలు చేయాలని, సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎలాంటి సమాచారం వచ్చిన వెంటనే పై అధికారులకు తెలియజేయాలని పేర్కొన్నారు.భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టంగా అమలు చేసి ప్రజలు ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకునేలా చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) జి. బస్వా రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, ఎస్ఐ సంతోష్ రెడ్డి, ఐటీ కోర్ ఎస్సై నిషిత్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## ప్రజల భాగస్వామ్యం కోసం గ్రామసభ

చేయూత పథకం కింద -- 194 మంది,కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ పథకం కింద -- 7 మంది.రేషన్ కార్డుల కింద -- 22 మందిఅలాగే, ప్రభుత్వ పథకాలకు అర్హులైన, ఇప్పటికే లబ్ధి పొందుతున్న వారి పేర్లను సభలో చదివి వినిపించారు.గ్రామాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల భాగస్వామ్యంతో సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఈ గ్రామసభ వేదికగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకున్న లబ్దిదారులు మాట్లాడారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక"లో భాగంగా గ్రామ స్థాయిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ గ్రామ సభలో ప్రభుత్వ సంక్షేమ పథకాల పై చర్చలు జరపడం, లబ్ధిదారుల అభిప్రాయాలను సేకరించడం, గ్రామ అభివృద్ధి అవసరాలను గుర్తించడం, గ్రామ సమస్యలను చర్చించి పరిష్కార మార్గాలను నిర్ణయించడం ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు.
ఈ సమావేశంలో రైతు భరోసా పథకం, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ. 500/-కి గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్), కళ్యాణలక్ష్మి / షాదీ ముబారక్ వంటి ప్రధాన సంక్షేమ పథకాల పై అవగాహన కల్పించబడుతుందనిఅదేవిధంగా, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ఇంటర్మీడియట్ వరకు అల్పాహార పథకం, మధ్యాహ్నా భోజన పథకం, దివ్యాంగ విద్యార్థులకు మోటరైజ్డ్ వాహనాల పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, వడ్ల కొనుగోలు బోనస్, పెన్షన్లు వంటి కొత్త పథకాల పై కూడా వివరాలు



అందించబడతాయని గ్రామ సభలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, రైతులు, యువత, స్వయం సహాయక సంఘాల సభ్యులు ,పథకాల లబ్ధిదారులు అందరూ భాగస్వాములు కావాలని, గ్రామ సమస్యలను గుర్తించి వాటికి ప్రాధాన్యత కేటాయించి, సంబంధిత రిజిస్టర్ లో నమోదు చేసి పరిష్కార చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరేలా చేయడం లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామ ప్రజలందరూ ఈ గ్రామ సభలో తప్పనిసరిగా పాల్గొని ప్రభుత్వ పథకాల పై పూర్తి సమాచారం తెలుసుకొని తమ అభిప్రాయాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ప్రజలను కోరారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షేక్ సాలేహా సుల్తానా, జిల్లా అధికారులు, మండలాధికారులు, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి ప్రశాంత్, గ్రామ ప్రజలు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా ఘనంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



మెండోరా: మండలంలోని సోన్‌పెట్ గ్రామంలో రూ.24 లక్షల వ్యయంతో పునర్నిర్మించిన హనుమాన్ దేవాలయం ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన, ప్రత్యేక పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.
కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి హాజరై స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి భావాన్ని వ్యక్తం చేశారు.

## ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక గ్రామసభ.



**ఆర్మూర్,ఏప్రిల్ 2 ప్రజాజ్యోతి**

గ్రామంలోని సమస్యలను పరిష్కరించేందు గ్రామసభ ఏర్పాటు చేసుకున్నామని గ్రామ సర్పంచ్ ఏనుగు ప్రణుక అన్నారు.ఆర్మూర్ మండలంలోని ఫతేపూర్ గ్రామంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి డిప్యూటీ తాసిల్దార్ సుజాత హాజరైనారు. వృద్ధాప్య పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లపై ఉన్న 11 కెవి విద్యుత్ లైన్లను తొలగించాలని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని వారు చెప్పారు.ప్రజలకు మరింత చేరువై ప్రజల సమస్యలకు పరిష్కారం చూపేందుకు గ్రామసభలు చక్కటి అవకాశమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిన్న గంగారెడ్డి, కార్యదర్శి డి శ్రీధర్, జిపిఓ బాలకిషన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అంగన్వాడి, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలి

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 02. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి పట్టణంలో గురువారం నిర్వహిస్తున్న హనుమాన్ జయంతి శోభాయాత్ర బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. అనంతరం పోలీస్ కమాండ్ కంట్రోల్ హాల్ నుండి సీసీ కెమెరాల ద్వారా యాత్ర సాగుతున్న తీరును క్షుణ్ణంగ వీక్షిస్తు అధికారులకు తగు సూచనలు చేస్తున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద 40కి పైగా ప్రత్యేక సీసీ కెమెరాలు, ఎల్ఈడి స్క్రీన్ వ్యాన్లు మరియు డ్రోన్ల సహాయంతో నిరంతర నిఘా కొనసాగుతోందని ఎస్పీ ఈ సందర్భంగా వెల్లడించారు.శోభాయాత్ర సందర్భంగా ప్రజలకు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ సిబ్బందిని ఆదేశించారు. ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి సమాచారాన్ని ఉన్నతాధికారులకు చేరవేయాలని, అప్రమత్తంగా ఉంటూ భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. భక్తులు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకునేలా పోలీస్ యంత్రాంగం అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకుందని ఎస్పి గారు స్పష్టం చేశారు.
మత సామరస్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని, పోలీసులకు సహకరించి పండుగను శాంతియుతంగా ముగించాలని ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. నరసింహ రెడ్డి , కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, పట్టణ సీఐ నరహరి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొని బందోబస్తును పర్యవేక్షించారు.

# అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

**బాన్సువాడ ఆర్సి, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)**
బాన్సువాడ నియోజకవర్గంలోని పోతంగల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ శాసన సభ్యుడు పోచారం శ్రీనివాసరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు కూడా పాల్గొన్నారు. అనంతరం బాన్సువాడ పట్టణంలోని పెద్ద హనుమాన్ ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇదే సందర్భంగా బాన్సువాడ గ్రామీణ మండలం సోమేశ్వర్ గ్రామంలో ఈ నెల 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరుగుతున్న ఆంజనేయ స్వామి విగ్రహ పునఃప్రతిష్ఠాపన మహోత్సవాలలో పోచారం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ వేడుకలలో శ్రీ వినాయకుడు, శివలింగం, నందివాహనం, ధ్వజస్తంభం, శిఖర స్థిర ప్రతిష్ఠాపన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.ఆలయ ధర్మకర్త పోచారం సురేందర్ రెడ్డి



ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమాలలో బాన్సువాడ పట్టణ, గ్రామీణ మండలాలు మరియు పోతంగల్ మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

### -ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్2(ప్రజాజ్యోతి);**
తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఉత్తమమైన విద్యా బోధనను ప్రభుత్వం అందజేస్తున్నట్టు నాగిరెడ్డిపేట్ ఇంచార్జి ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని బొల్లారం గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించవద్దని,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యావంతులైన ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధనను అందిస్తారని, ప్రభుత్వ పరంగా విద్యార్థులకు 5వ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం ద్వారా బోధనను అందిస్తున్నట్టు , విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు,స్కూల్ యూనిఫామ్ లు ,మధ్యాహ్న భోజనం ,పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతున్నారని ఆయన తెలిపారు.మన ఊరు బడులను



కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రానున్న విద్యాసంవత్సరంలో గుణాత్మక విద్యను అందించే దిశగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రభు గౌడ్,పంచాయతీ పాలకవర్గం సభ్యులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు రాక టవర్ ఎక్కిన వ్యక్తి

**రాజంపేటలో ఉద్రిక్తత**
**ఆవేదనతో ఆత్మహత్యాయత్నం చేసిన హైమద్..**
**అప్రమత్తంగా పోలీసులు రక్షణ**
**తహసీల్దార్ కాళ్లు మొక్కిన ఘటనతో కలకలం**
**అధికారులపై స్థానికుల ఆగ్రహం**

**రాజంపేట ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)**
రాజంపేట మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకున్న ఘటన స్థానికంగా తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకంలో తనకు ఇల్లు కేటాయించలేదన్న ఆవేదనతో హైమద్ అనే వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి దిగడం కలకలం రేపింది. పలుమార్లు అధికారులను సంప్రదించినప్పటికీ తన సమస్యకు సరైన స్పందన రాలేదని హైమద్ ఆరోపించాడు. తన సమస్యను తెలియజేయడానికి పత్రికా విలేకరుల సమావేశానికి వెళ్లగా పోలీసులు అడ్డుకోవడంతో మరింత నిరాశకు గురైనట్లు తెలిపాడు. ఈ నేపథ్యంలో ఆవేశానికి లోనైన హైమద్ టవర్‌పైకి ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని చాకచక్యంగా వ్యవహరించి అతనిని కిందికి దించారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. అయితే తరువాత కూడా సమస్య పరిష్కారం కాలేదని భావించిన హైమద్, ప్రధాన కార్యాలయం వద్ద తహసీల్దార్ జానకి వద్దకు వెళ్లి కాళ్లు మొక్కి తన ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ ఘటన అక్కడ ఉన్న వారిని కలచివేసింది. ప్రజల సమస్యలు వినిపించుకునే పరిస్థితి లేకపోవడం వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని స్థానికులు విమర్శించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమల్లో పారదర్శకత ఉండాలని, అర్హులైన వారికి న్యాయం చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఆవేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ ఘటన రాజంపేటలో చర్చనీయాంశంగా మారింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు



పునరావృతం కాకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు. రాజంపేట మండల ప్రజా రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షుడు అనిల్ పటేల్ మాట్లాడుతూ, తహసీల్దార్ నిర్లక్ష్యం వల్లే ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆరోపించారు. బాధితుడు అధికారికి కాళ్లు మొక్కాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమని పేర్కొన్నారు. తహసీల్దార్‌ను తక్షణమే సస్పెండ్ చేసి, ఆర్డీవో మరియు కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



# గొడుగు మర్రి తండ లో సిసి రోడ్డు ప్రారంభం



**రామారెడ్డి ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి)**
గ్రామపంచాయతీ పరిధిలో మొండి వీరన్న తండాలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం చేసిన సర్పంచ్ సలావత్ రవి నాయక్ ఎస్డిఎఫ్ నిధులు 4 లక్షల రూపాయల తో సర్పంచ్ రవి నాయక్, ఉప సర్పంచ్ శంకర్, వాడు మెంబర్లు,లక్ష్మీ, రాజు,పకీర, గిని రాజేందర్,బట్టు గణేష, సవిత శ్రీరామ్,పంతులు, పూజారి రాజు మహారాజు,పెద్ద మనుషులు,దామల, మంగిత్య,తిరుపతి, రాజు, చందు,బిక్య, తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్: 31 మందికి శిక్షలు, నలుగురికి జైలు

### - క్షణికానందం.. కుటుంబానికి తీరని శోకం: జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 02. (ప్రజాజ్యోతి)**
జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ చేపట్టిన చర్యల్లో భాగంగా, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 31 మందికి న్యాయస్థానం శిక్షలు ఖరారు చేసింది. ఇందులో నలుగురికి జైలు శిక్ష పడగా, అందరికీ కలిపి ?34,000/- జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రమాదాలు అనేవి విధి రాత కాదని, మనం చేసే చిన్న నిర్లక్ష్యం వల్లే సంభవిస్తాయని స్పష్టం చేశారు. ఇంటి పెద్ద మరణిస్తే ఆ కుటుంబం మొత్తం ఆర్థికంగా, మానసికంగా రోడ్డున పడుతుందని, మద్యం మత్తులో స్టీరింగ్ పట్టడం అంటే ప్రాణాలతో చెలగాటం ఆడటమేనని ఆయన హెచ్చరించారు. మీ కుటుంబ క్షేమం కోసం నిబంధనలు పాటించాలని, చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రామ్ లక్ష్మణ్‌పల్లిలో మహిళ మృతి..

### బాధిత కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సాయం

**గాంధారి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండలం రామలక్ష్మణపల్లి గ్రామంలో బుధవారం విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చిన్నోళ్ల మన్నెమ్మ అనే మహిళ మధ్యాహ్నం మృతిచెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కే. అనిల్ కుమార్ తక్షణమే మృతురాలి నివాసానికి చేరుకుని, ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గ్రామంలో ఏ కుటుంబంలో మరణం సంభవించినా వారికి అండగా నిలుస్తానని గుర్తుచేశారు.ఈ నేపథ్యంలో మన్నెమ్మ కుటుంబానికి తక్షణ సాయంగా రూ.5,000 నగదు అందజేశారు. కష్టకాలంలో సర్పంచ్ అందించిన సహాయాన్ని గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్ సింగ్, రామచంద్రరావు, సంజీవులు తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## షార్ట్ సర్క్యూట్తో అగ్నిప్రమాదం..

**- సుమారు కోటి రూపాయల నష్టం జరిగిందని కుటుంబ సభ్యుల ఆవేదన,**
**- ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు విజ్ఞప్తి.**





**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 02. (ప్రజాజ్యోతి)**

దేవునిపల్లి 12వ వార్డులో విద్యుత్ నగర్ కాలనీలో వడ్ల బాల్ చంద్రం సంబంధించిన వారి యొక్క షాపు, పైన వారు నివాసం ఉంటున్న భవనం పూర్తిగా షార్ట్ సర్క్యూట్తో మంటల్లో దెబ్బతిన్నది దీనితో షాపులో ఉన్నటువంటి కలప గృహానికి సంబంధించినటువంటి ఫ్రేములు ప్లైవుడ్ షాప్ కు సంబంధించిన వస్తు సామాగ్రి.. చాలా ఖరీదైనటువంటి మిషనరీ చేతి పనిముట్లు వగైరా షార్ట్ సర్క్యూట్ తో బుధవారం ఉదయం నాలుగున్నర గంటలకు మంటల్లో ఖాళీ బూడిదయ్యా యి కింది ఫ్లోర్ ఉన్నటువంటి మంటలకు పైన వార్ నివసిస్తున్నటువంటి మంటలతో చుట్టుముట్టి పొగతో భవనం మొత్తం దెబ్బతిని సుమారు కోటి రూపాయల నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు వాళ్లను కాలనీవాసులు కదిలిస్తే కన్నీరు కారుస్తూ బోరున విలపించాడు జరిగింది అందరిని అక్కడున్న వారిని చాలా బాధ తప్ప హృదయంతో వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారికి తగిన అత్యవసర ఆర్థిక సాయం చేయాలని కాలనీవాసులు కోరారు

# చిన్న మల్లారెడ్డి గ్రామంలో ప్రజాపాలనకు కొత్త దిశగా గ్రామసభ

**-కామారెడ్డి రూరల్ 02 ప్రజా జ్యోతి**
**- 99 రోజుల ప్రణాళికపై విస్తృత చర్చలు**

కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో గ్రామసభ సమావేశం అత్యంత ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించబడింది. ఈ సమావేశానికి తహసిల్దార్ హిమబిందు హాజరై కార్యక్రమాన్ని సమగ్రంగా పర్యవేక్షించారు. గ్రామ సర్పంచ్ శ్రీమతి బీమాయల లక్ష్మి రాజు అధ్యక్షతన జరిగిన ఈ గ్రామ పంచాయతీ సెక్రెటరీ సమావేశం గ్రామాభివృద్ధి దిశగా కీలక నిర్ణయాలకు వేదికైంది.గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో జరిగిన ఈ సమావేశంలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలపై అధికారులు, ప్రజలు విస్తృతంగా చర్చించారు. గ్రామంలో తాగునీరు, పారిశుధ్యం, రహదారుల అభివృద్ధి, విద్యా సదుపాయాలు, వైద్య సేవలు వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ హిమబిందు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు కట్టుబడి పని చేయాలని సూచించారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

సర్పంచ్ బీమాయల లక్ష్మి రాజు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజల సహకారంతోనే ప్రణాళికలు విజయవంతమవుతాయని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా పారదర్శకంగా పాలన కొనసాగిస్తామని తెలిపారు.

వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తమ తమ విభాగాలకు సంబంధించిన పథకాలు, సేవల గురించి గ్రామ ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు. ముఖ్యంగా రైతులకు వ్యవసాయ సబ్సిడీలు, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు, యువతకు ఉపాధి మార్గాలు వంటి అంశాలపై వివరించారు.గ్రామసభలో పాల్గొన్న గ్రామ ప్రజలు తమ సమస్యలు, అవసరాలు, అభిప్రాయాలను అధికారుల ముందుంచి పరిష్కారాలు కోరారు. అధికారులు వాటిని నమోదు చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాఖల అధికారులు ప్రభుత్వ పాఠశాల సిబ్బంది అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు గ్రామ శాఖల అధికారులు పాల్గొన్నారు గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, అంగన్వాడి సిబ్బంది, వలంటీర్లు మరియు ఇతర గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామాభివృద్ధిపై తమ ఆసక్తిని చాటారు.

మొత్తంగా చిన్న మల్లారెడ్డి గ్రామంలో నిర్వహించిన ఈ గ్రామసభ సమావేశం ప్రజాపాలనకు మరింత బలాన్ని చేకూర్చుతూ, గ్రామ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలిచింది.



# అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

**బీబీపేట్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 2**

బీబీపేట మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనకాల ఉన్న శ్రీ బాలాంజనేయ స్వామి వారి ఆలయంలో శుక్రవారం రోజున హనుమాన్ మాల ధారణ స్వాములవారి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిపించడం జరిగింది. శ్రీ బాల ఆంజనేయ స్వామి వారికి ఉదయం పంచామృత, ఫల అభిషేకములు, సింధూర పూజ, నాగవల్లి దళ పత్ర పూజ, మన్యు సూక్త హోమము, పూర్ణాహుతి జరిపించడం జరిగింది. అనంతరం మధ్యాహ్నం 1.00గం.లకు అన్నదాన కార్యక్రమం జరిపించడం జరిగింది అని హనుమాన్ దేవాలయం మాల ధారణ స్వాములు తెలియజేయడం జరిగింది. మరియు ఇట్టి అన్నదాన కార్యక్రమానికి అన్నదాతగా సహకరించిన డాక్టర్ మాసానిపల్లి పెరుమాండ్లు. చంద్రకళ వాళ్లని శాలువాతో సన్మానం చేసి అనంతరం సాయంత్రం 6.00గం. శ్రీ ఆంజనేయ స్వామి వారి ఉత్సవ విగ్రహం ఊరేగింపు సేవ భాజా భజంత్రీలతో, డప్పు చప్పుళ్ళతో, మేళాలతో, భాజా భజంత్రీలతో, భజన పాటలతో, కోలాట ఆటలతో అంగరంగ వైభవంగా ప్రధాన వీధుల గుండా



ఊరేగింపు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో హనుమాన్ మాల ధారణ స్వాములు, హనుమాన్ భక్తులు, గ్రామ సర్పంచ్ ఉప్పల సాత్విక సాయి, ఉప సర్పంచ్ చందుపట్ల ప్రశాంత్, వార్డు సభ్యులు, పెద్దలు, పుర ప్రముఖులు, మహిళలు, మండల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హైమద్ ఘటనపై రాజకీయ దుమారం

**-తాసిల్దార్ సస్పెన్షన్ డిమాండ్..?**
**-కాళ్లు మొక్కించిన ఘటనపై మండిపడ్డ అనిల్ పటేల్..?**
**-బీసీ యువకుడికి జరిగిన అవమానంపై ఆవేదన..?**
**-తాసిల్దార్పై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్..?**
**-బాధితుడికి తీన్మార్ మల్లన్న మద్దతు హామీ..?**

**రాజంపేట ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి**

రాజంపేట మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకున్న హైమద్ ఘటనపై రాజకీయ స్పందనలు వెల్లువెత్తుతున్నాయి. తాసిల్దార్ జానకి హైమద్ కాళ్లు పట్టుకోవడం, అంతకుముందు సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్యాయత్నం చేయడం తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ ఘటనను ఖండిస్తూ రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షుడు అనిల్ పటేల్ స్పందించారు. తాసిల్దార్కు పరిస్థితులు తెలిసినా యువకుడిని కాళ్లు మొక్కించే పరిస్థితి రావడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో తాసిల్దార్పై తక్షణ చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని డిమాండ్ బాధితుడు హైమద్కు తాను, తన



పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న పూర్తి మద్దతు ఇస్తారని తెలిపారు. ప్రజల సమస్యలను గౌరవంగా పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

## అగ్నిప్రమాద బాధితురాలికి అండగా గండివేట్ గ్రామస్తులు

**గాంధారి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలం గండివేట్ గ్రామంలో అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన పేద కుటుంబానికి గ్రామస్తులు అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన సాకాలి గంగవ్వ నివసిస్తున్న గుడిసె ప్రమాదవశాత్తూ అగ్నికి ఆహుతై పూర్తిగా దగ్ధమైంది.ఈ విషయం తెలిసిన వెంటనే గురువారం స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు బాధితురాలి ఇంటికి చేరుకుని పరామర్శించారు. ఆమె కుటుంబ పరిస్థితిని తెలుసుకుని తక్షణ సహాయాన్ని అందించారు.ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు ఫ్రెండ్స్ యూత్ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంగవ్వ కుటుంబానికి నిత్యావసర సరుకులు, బియ్యం, పప్పులు, వంట సామాగ్రి అందజేశారు. అదనంగా తక్షణ అవసరాల కోసం కొంత నగదు సాయాన్ని కూడా అందించారు.ప్రతికూల పరిస్థితుల్లో ఉన్న కుటుంబాన్ని ఆదుకోవడంలో గ్రామ యువత కీలక పాత్ర పోషించింది. ఫ్రెండ్స్ యూత్ సభ్యులు విరాళాలు సేకరించి అందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, యువత మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కష్టకాలంలో తమకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ బాధితురాలు గంగవ్వ కన్నీటి పర్యంతమై కృతజ్ఞతలు తెలిపారు.



# శబ్దిపూర్ గ్రామంలో గ్రామ సభ నిర్వహణ

**కామారెడ్డి రూరల్ 02ఏప్రిల్ ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం శబ్దిపూర్ గ్రామంలో గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో గ్రామ సభను అత్యంత ఘనంగా, ప్రజల విస్తృత పాల్గొనికతో నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రేకులపల్లి పద్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై సవివరంగా చర్చలు జరిపారు. ఎంపీఓ త్రివేద్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమానికి మరింత ప్రాముఖ్యతను తీసుకొచ్చారు.

ఈ గ్రామ సభలో గ్రామ పంచాయితీ పాలకవర్గ సభ్యులు, గ్రామ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్లు, అంగన్‌వాడి ఆయాలు, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సెక్రటరీ, గ్రామ సంఘాల అధ్యక్షులు, మహిళా సంఘాల సభ్యులు, కమ్యూనిటీ అకౌంటెంట్లు (సి.ఏలు) మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్యంగా మహిళల భాగస్వామ్యం విశేషంగా కనిపించింది.

గ్రామంలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రగతి, పారిశుధ్య పరిస్థితులు, తాగునీటి సరఫరా, విద్యుత్ సమస్యలు, పాఠశాలల పరిస్థితి, అంగన్‌వాడి సేవలు, ఆరోగ్య సదుపాయాలు, వ్యవసాయానికి సంబంధించిన అంశాలు వంటి పలు కీలక విషయాలపై గ్రామ సభలో సమగ్రంగా చర్చించారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల ముందు ఉంచి, వాటి పరిష్కారానికి అవసరమైన సూచనలు చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ రేకులపల్లి పద్మ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ప్రజల సహకారం అత్యంత అవసరమని, ప్రతి పథకం నిజంగా అర్హులైన వారికి చేరేలా కృషి చేస్తామని తెలిపారు. ఎంపీఓ త్రివేద్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు.



గ్రామ మహిళా సంఘాల సభ్యులు, సి.ఏలు చురుకుగా పాల్గొని గ్రామాభివృద్ధిపై తమ అభిప్రాయాలు వెల్లడించడం ఈ సమావేశానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళల భాగస్వామ్యం గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు.

గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సూచనలు, అభిప్రాయాలు తెలియజేసి గ్రామ సభను విజయవంతం చేయడం విశేషం. ప్రజలతో కలిసి నిర్ణయాలు తీసుకోవడం ద్వారా గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా నడిపించవచ్చని ఈ గ్రామ సభ స్పష్టం చేసింది.

ఈ కార్యక్రమం గ్రామస్థాయిలో ప్రజాస్వామ్య పద్ధతిలో పాలన ఎలా సాగాలో చూపిన మంచి ఉదాహరణగా నిలిచింది. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తే శబ్దిపూర్ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని సభలో ఏకగ్రీవంగా అభిప్రాయం వ్యక్తమైంది.

# గర్గుల్ గ్రామంలో గ్రామ సభ

## పాల్గొన్న సర్పంచ్ దివ్య రవితేజ గౌడ్

**కామారెడ్డి రూరల్ 2ఏప్రిల్ ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో గ్రామ సభను అత్యంత వైభవంగా, ప్రజల విస్తృత భాగస్వామ్యంతో నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవి తేజ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సభ గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారానికి ఒక వేదికగా నిలిచింది. గ్రామ ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా పాల్గొనడంతో ఈ సమావేశం ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని వివిధ శాఖల అధికారులు, గ్రామ సంఘాల అధ్యక్షులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ వీవోఏలు, సి.ఏలు, ఎలక్ట్రిక్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, జీపీఓ రవి, గ్రామ పంచాయతీ సెక్రటరీ శోభ, అంగన్‌వాడి టీచర్లు, ఆశా వర్కర్లు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి విభాగానికి చెందిన ప్రతినిధులు తమ శాఖల పనితీరును వివరించి, గ్రామ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను చర్చించారు.

గ్రామంలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రగతి, పారిశుధ్య పరిస్థితులు, తాగునీటి సరఫరా, విద్యుత్ సమస్యలు, పాఠశాలల నిర్వహణ, అంగన్‌వాడి సేవలు, ఆరోగ్య సేవలు, మహిళా సాధికారత, వ్యవసాయ రంగ సమస్యలు వంటి పలు కీలక అంశాలపై గ్రామ సభలో సమగ్రంగా చర్చించారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల ముందు ఉంచి, వాటి పరిష్కారానికి అవసరమైన సూచనలు, అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చింతల దివ్య రవి తేజ గౌడ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని, ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు చేరేలా కృషి చేస్తామని తెలిపారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అన్ని



వర్గాల ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. అధికారులు మాట్లాడుతూ గ్రామ ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, అభివృద్ధి కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలోని మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.

మహిళా సంఘాల సభ్యులు, వీవోఏలు, సి.ఏలు చురుకుగా పాల్గొని గ్రామాభివృద్ధిపై తమ అభిప్రాయాలను తెలియజేయడం ఈ సమావేశానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళల భాగస్వామ్యం గ్రామ పురోగతికి ముఖ్య ఆధారమని సభలో అభిప్రాయపడారు.

గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తమ సూచనలు, అభిప్రాయాలను తెలియజేసి గ్రామ సభను విజయవంతం చేయడం విశేషం. ప్రజలతో కలిసి తీసుకున్న నిర్ణయాలు గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా నడిపిస్తాయని ఈ సమావేశం స్పష్టం చేసింది. ఈ కార్యక్రమం గ్రామస్థాయిలో ప్రజాస్వామ్య పద్ధతిలో పాలన ఎలా సాగాలో చూపిన మంచి ఉదాహరణగా నిలిచింది. ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు సమన్వయంతో పని చేస్తే గర్గుల్ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని సభలో  సర్పంచ్ పేర్కొన్నారు

# ఇస్రోజీవాడి గ్రామంలో గ్రామ సభ పాల్గొన్న సర్పంచ్ చిందం మల్లేష్ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్

## ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృత చర్చలు

కామారెడ్డి రూరల్ 2 ఏప్రిల్ ప్రజా జ్యోతి

కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో గ్రామ సభను అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్య అంశాలపై సవివరంగా చర్చలు జరిపారు. ఉప సర్పంచ్ సిద్ధం స్వామి కార్యక్రమానికి సహకరించి సభను విజయవంతంగా నిర్వహించారు.

ఈ గ్రామ సభలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ జీపీఓ రవి, గ్రామపంచాయతీ సెక్రటరీ కల్పన, గ్రామ సంఘాల మహిళా అధ్యక్షులు, గ్రామ వీవోఏలు, సి.ఏలు, ఎలక్ట్రిక్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్లు, ఆశా వర్కర్లు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామంలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రగతి, పారిశుధ్య పరిస్థితులు, తాగునీటి సమస్యలు, విద్యుత్ సరఫరా, పాఠశాలల నిర్వహణ, అంగన్‌వాడి సేవలు, ఆరోగ్య సేవలు, మహిళా సంఘాల అభివృద్ధి, వ్యవసాయ రంగ సమస్యలు వంటి అనేక కీలక అంశాలపై గ్రామ సభలో సమగ్రంగా చర్చించారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కార మార్గాలపై సూచనలు చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ప్రజల సహకారం కీలకమని, ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకం అర్హులైన వారికి చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉప సర్పంచ్ సిద్ధం స్వామి మాట్లాడుతూ గ్రామ ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

గ్రామ మహిళా సంఘాల అధ్యక్షులు, వీవోఏలు, సి.ఏలు చురుకుగా పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేయడం ఈ గ్రామ సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళల భాగస్వామ్యం గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని సభలో అభిప్రాయపడారు.

గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తమ సూచనలు, అభిప్రాయాలను వెల్లడించి గ్రామ సభను విజయవంతం చేయడం విశేషం. ప్రజల భాగస్వామ్యంతో తీసుకున్న నిర్ణయాలు గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా నడిపిస్తాయని ఈ సమావేశం స్పష్టం చేసింది.

ఈ కార్యక్రమం గ్రామస్థాయిలో ప్రజాస్వామ్య పాలనకు మంచి నిదర్శనంగా నిలిచింది. ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు సమన్వయంతో పని చేస్తే ఇస్రోజీవాడి గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని సభలో ఏకగ్రీవంగా అభిప్రాయం వ్యక్తమైంది.



# గాంధారిలో ఘనంగా 'ప్రజాపాలన' గ్రామ సభ

## ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం-డీఆర్‌డీఓ సురేందర్

**గాంధారి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన 'ప్రజాపాలన' గ్రామ సభ ఘనంగా జరిగింది. స్థానిక సర్పంచ్ రేణుక--సంజీవ్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సభకు మండల ప్రత్యేక అధికారి (డీఆర్‌డీఓ) సురేందర్, తహసీల్దార్ రేణుక చౌహాన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై అధికారులు సమీక్ష నిర్వహించారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న మౌలిక సదుపాయాల సమస్యలు, అర్హులకు సంక్షేమ పథకాల లబ్ధి అందేలా తీసుకోవాల్సిన చర్యలు, ప్రజల నుండి వచ్చిన అర్జీల పరిష్కారం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామస్థుల నుండి వచ్చిన విన్నపాలను అధికారులు శ్రద్ధగా విని, వాటిని ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డీఆర్‌డీఓ సురేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భాస్కర్ గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఐకేపీ సీసీ గొర్రె రాములు, వీఓఏలు, గ్రామ పాలకవర్గ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మాతృభాషలో చార్జ్‌షీట్ ఇవ్వాలని బక్కి వెంకటయ్యకు వినతి పత్రం

## – ప్రజల హక్కుల పరిరక్షణకు ప్రతినిధుల డిమాండ్

**కామారెడ్డి రూరల్ ఏప్రిల్ 02 ప్రజా జ్యోతి**

ప్రజలకు న్యాయపరమైన ప్రక్రియలు సులభంగా అర్థమయ్యేలా ఉండాలని, ముఖ్యంగా చార్జ్‌షీట్ వంటి కీలక పత్రాలు మాతృభాషలో అందించాలని కోరుతూ స్థానిక ప్రజా ప్రతినిధులు బక్కి వెంకటయ్య గారికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమం ప్రజల హక్కుల పరిరక్షణకు సంబంధించిన ముఖ్యమైన అడుగుగా నిలిచింది.

ఈ సందర్భంగా మాట్లాడిన ప్రతినిధులు, ప్రస్తుత పరిస్థితుల్లో చాలా అధికారిక పత్రాలు ఆంగ్ల భాషలోనే ఇవ్వబడుతున్నాయని, దీని వల్ల గ్రామీణ ప్రాంతాలకు చెందిన సాధారణ ప్రజలు వాటిని పూర్తిగా అర్థం చేసుకోలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చట్టపరమైన అంశాలు సరిగ్గా గ్రహించలేకపోవడం వల్ల కొన్నిసార్లు తమ హక్కులను వినియోగించుకోవడంలో వెనుకబడుతున్నారని వారు పేర్కొన్నారు.

మాతృభాషలో చార్జ్‌షీట్ అందిస్తే ప్రతి వ్యక్తి తనపై ఉన్న ఆరోపణలు, కేసు వివరాలు, తదితర అంశాలను స్పష్టంగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుందని, తద్వారా న్యాయవ్యవస్థ మరింత పారదర్శకంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. ఇది కేవలం ఒక అభ్యర్థన మాత్రమే కాకుండా ప్రజల మౌలిక హక్కులకు సంబంధించిన అంశమని కూడా వారు స్పష్టం చేశారు.

అదనంగా, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పిస్తుందని, అందులో భాగంగా ప్రభుత్వ వ్యవహారాలు ప్రజలకు అర్థమయ్యే భాషలో ఉండటం అత్యంత అవసరమని పేర్కొన్నారు. మాతృభాషకు ప్రాధాన్యత



ఇవ్వడం ద్వారా ప్రజల్లో న్యాయంపై నమ్మకం పెరుగుతుందని, సామాజిక న్యాయం బలోపేతం అవుతుందని వివరించారు.

ఈ కార్యక్రమంలో బంటు రాజు, అసిరిపతి మనోజ్, కొట్టూరి జగదీశ్వర్, కొత్తపల్లి మల్లయ్య, గైని రాజు తదితరులు పాల్గొని తమ మద్దతును తెలియజేశారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడింది.

చివరగా, ఈ వినతి పత్రంపై బక్కి వెంకటయ్య గారు మరియు సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించి, భవిష్యత్తులో మాతృభాషలో చార్జ్‌షీట్లు అందించే విధంగా తగిన చర్యలు తీసుకుంటారని పాల్గొన్న వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ డిమాండ్ అమలులోకి వస్తే గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని వారు పేర్కొన్నారు.

# నేరల్ తండాలో 99 రోజుల ప్రణాళిక గ్రామ సభ





**గాంధారి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని నేరల్ తండా గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామ సమస్యలు మరియు భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ బస్సీ రవీందర్ అధ్యక్షత వహించగా, ఉపసర్పంచ్ రాథోడ్ నెహ్రూ, స్పెషల్ ఆఫీసర్ మధు, గ్రామపంచాయతీ సెక్రటరీ అజయ్ కుమార్ పాల్గొన్నారు. అలాగే అంగన్వాడీ టీచర్ రాజ్యలక్ష్మి, పాఠశాల హెడ్‌మాస్టర్ దేవుల, ఫారెస్ట్ సిబ్బంది ప్రభు, లైన్మెన్ స్వామి, ఏఎన్ఎం నిర్మల, గ్రామ అధ్యక్షుడు బస్సీ బంతియా తదితర గ్రామ పెద్దలు హాజరయ్యారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన పథకాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల మెరుగుదలపై అధికారులతో గ్రామస్తులు చర్చించి సూచనలు అందించారు. ప్రభుత్వం చేపడుతున్న 99 రోజుల ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని ఈ సందర్భంగా అధికారులు సూచించారు.

# క్యాసం పల్లి గ్రామంలో గ్రామ సభ

## -- వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



కామారెడ్డి రూరల్ 2 ఏప్రిల్ ప్రజా జ్యోతి

కామారెడ్డి మండలం పరిధిలోని క్యాసం పల్లి గ్రామంలో గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ అధ్యక్షత వహించగా, స్పెషల్ ఆఫీసర్ మరియు ఎంపీడీఓ ఎం.ఎబ్సిబ్ రాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలు వంటి పలు కీలక అంశాలపై గ్రామ సభలో విస్తృతంగా చర్చించారు. గ్రామంలోని పారిశుద్ధ్యం, తాగునీరు, విద్య, ఆరోగ్య సేవలు, సంక్షేమ పథకాల అమలు వంటి విషయాలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి



చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను ప్రతి అర్హుడికి అందించే దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు.

అనంతరం గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ ప్రారంభించారు. రైతులు తమ పంటలను నేరుగా ప్రభుత్వానికి అమ్ముకునేలా ఈ కేంద్రం ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. రైతులకు న్యాయమైన ధరలు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ పంచాయతీ అధికారులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, జీపీఓలు, అంగన్వాడి టీచర్లు, పాఠశాల సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు, మహిళా సంఘ వీవోఏలు, సీఏలు, ఆశ వర్కర్లు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గామాభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ అడప శ్యామ్ పిలుపునిచ్చారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ఎల్లారెడ్డి బీజేపీ శిక్షణ తరగతులు నేటి నుంచి ప్రారంభం



**గాంధారి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి)**

రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఎల్లారెడ్డి నియోజకవర్గ స్థాయి భారతీయ జనతా పార్టీ (బీజేపీ) శిక్షణ తరగతులు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. ఈ కార్యక్రమం ఏప్రిల్ 3 మరియు 4 తేదీలలో తాడ్వాయి మండలం ఎర్రపహాడ్‌లోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు గాంధారి మండల బీజేపీ అధ్యక్షుడు మధుసూదన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ బలోపేతం, కార్యకర్తల నైపుణ్యాల అభివృద్ధి లక్ష్యంగా ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఏప్రిల్ 3న మధ్యాహ్నం 3 గంటలకు కార్యక్రమం ప్రారంభమై, ఏప్రిల్ 4న మధ్యాహ్నం భోజన విరామం అనంతరం ముగియనుంది. ఈ శిక్షణ తరగతులకు నియోజకవర్గ పరిధిలోని బూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు, మండల బాడీ సభ్యులు, మోర్చాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, సర్పంచులు (ప్రస్తుత, మాజీ)తో పాటు లీగల్, ఐటీ సెల్ ప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ శిబిరంలో పార్టీ ఆవిర్భావం, సిద్ధాంతాలు, యోగా, క్రీడలు మరియు భవిష్యత్ కార్యాచరణపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. రెండో రోజు ఉదయం అల్పాహారంతో తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. కార్యకర్తలు రాత్రి వేళ ఫంక్షన్ హాల్‌లోనే బస చేయాల్సి ఉంటుందని, అందువల్ల అవసరమైన వ్యక్తిగత వస్తువులు వెంట తెచ్చుకోవాలని సూచించారు. సమయపాలన పాటిస్తూ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని మధుసూదన్ రావు కోరారు.

# క్యాసం పల్లి తండాలో గ్రామ సభ

## -- అభివృద్ధి దిశగా కీలక నిర్ణయాలు

**కామారెడ్డి రూరల్ 2 ఏప్రిల్ ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం పరిధిలోని క్యాసం పల్లి తండాలో గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం, ప్రభుత్వ పథకాల అమలు, గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారం వంటి అనేక ముఖ్య అంశాలపై గ్రామ సభలో సమగ్రంగా చర్చించారు.

గ్రామ సభలో గ్రామ ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల ముందుంచి వివరించారు. ముఖ్యంగా తాగునీటి సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల మరమ్మత్తులు, విద్యుత్ సదుపాయాలు, పాఠశాలల్లో సౌకర్యాలు, అంగన్వాడి కేంద్రాల నిర్వహణ, ఆరోగ్య సేవలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. అధికారులు ప్రతి సమస్యను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కూడా అధికారులు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళా సంఘాల బలోపేతం, యువత ఉపాధి అవకాశాలు, రైతులకు అందుబాటులో ఉన్న సబ్సిడీలు, పంటల బీమా వంటి అంశాలపై కూడా వివరాలు వెల్లడించారు.

గ్రామ పాలకవర్గ సభ్యులు గ్రామాభివృద్ధి కోసం చేపట్టాల్సిన చర్యలను వివరించగా, గ్రామ ప్రజలు కూడా తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. గ్రామాన్ని శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌తో పాటు గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, వివిధ శాఖల అధికారులు, అంగన్వాడి టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, మహిళా సంఘ సభ్యులు, ఆశ వర్కర్లు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగి విజయవంతంగా ముగిసింది.

గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని సర్పంచ్ భూక్య శ్రీనివాస్ పిలుపునిచ్చారు.



# అంగరంగ వైభవంగా ఉభయ ఆలయాల రథోత్సవం





**రామారెడ్డి ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ సీతారామచంద్ర రాజరాజేశ్వర ఉభయ ఆలయాల బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా గత 15 రోజులుగా ప్రతిరోజు ఒక్కొక్క అవతారంపై శ్రీ సీతారామచంద్ర రాజరాజేశ్వర ఉత్సవ విగ్రహాలను ప్రధాన వీధుల గుండా భక్తులకు దర్శనమిస్తూ ఆలయంలో ప్రతిరోజు ఘనంగా పూజలు జరుపుతూ బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరి రోజుగా ఉభయ ఆలయాల రథోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ రకరకాల పూలమాలలతో ముస్తాబ్ చేసిన ఉభయ రాతలు, రథోత్సవాలలో భాగంగా ఆంజనేయ స్వామి జన్మదినం సందర్భంగా స్వామివారిని ఊరేగింపు తో పాటు మంగళ హారతులతో, భజన కార్యక్రమాలతో, ఉదయం సూర్యోదయం కంటే ముందు. ఉభయ ఆలయాల ఉత్సవమూర్తులను కన్నుల విందుగా గ్రామంలోని రాతలగైన్ నుండి రామారెడ్డి సబ్ స్టేషన్ వరకు వేలాదిమంది భక్తులతో భారీ బరువుతో కూడిన రథోత్సవాలను జై జై శ్రీరామ్, సీతారామచంద్ర స్వామి గోవిందా, రాజరాజేశ్వర స్వామి గోవిందా అంటూ ప్రజలు ,యువకులు, ఉత్సాహంతో స్వామివారి రథోత్సవాన్ని లాగడం జరిగింది. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు పులిహోర అల్పాహారాన్ని అందజేయడం జరిగింది. ఉత్సవమూర్తులను రథోత్సవం తర్వాత పల్లకి సేవలో అందంగా ముస్తాబు చేసి ఉభయ స్వామివారు లను భాజా భజంత్రీలతో డిజె సౌండ్ సప్పుడుతో యువకుల ఆటపాటలతో ఘనంగా రథోత్సవం నుండి ఆలయం కు పల్లకి సేవతో భుజాలపై మోసుకుంటూ తీసుకెళ్లడం జరిగింది. మార్గమధ్యలో స్వామివారికి మంగళ హారతులు ఘనంగా అందించారు. తదుపరి భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండప వేదికలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ వారు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క వేడుకలు చూడడానికి ఆయా గ్రామాల నుండి కాకుండా వివిధ జిల్లాల నుండి అనేక ప్రాంతాల నుండి వేలాదిమంది భక్తులు తరలి రావడం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ వారు రెండు రథోత్సవాలకు బందోబస్తు గట్టిగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్, ఎస్ఐ పి.రాజశేఖర్, నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం బందోబస్తుగా సీఐ శ్రీధర్ గౌడ్, పోలీస్ సిబ్బంది. ఆలయ కమిటీ అధ్యక్షుడు చైర్మన్ రంగు రవీందర్ గౌడ్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కుశనోల రమేష్, రాజేందర్, కోశాధికారి సౌడం నవీన్, సహాయకులు సుంకోజి గంగాధర్, బాలేష్, ఉత్సవ కమిటీ సభ్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులు, మైపాల్, ఎర్రోళ్ల రాజు, భూపతి శ్రీనివాస్,పడిగల శ్రీనివాస్, కారోబార్ శంకర్, సెక్రటరీ ప్రశాంత్, కృష్ణ యాదవ్, తాజా మాజీ సర్పంచ్ లు, కడెం శ్రీకాంత్, పులి సుధాకర్, నూతన వార్డు మెంబర్లు, స్వచ్ఛంద సేవకులు, ఈసన్నపల్లి సర్పంచ్ దూకి లచ్చయ్య, ఉప సర్పంచ్ రమేష్, కడెం సాయి,కడెం భైరవ కుమార్, ఇస్సాయిపేట్ భైరయ్య,కాసర్ల స్వామి, బండి భాస్కర్, బిట్ల అవినాష్, నోముల సందీప్, కాటం రాజేందర్, జోష్, భానూరి నర్సారెడ్డి, ఫోటో స్టూడియో ప్రకాష్, చిట్టిబాబు, రాజేందర్ గౌడ్, గుర్జగుంట స్వామి, బాల్ దేవ్ చిన్న అంజయ్య,గొల్ల శ్రీను,గణేష్, ఆలయ అర్చకులు, పురోహితులు, ప్రజలు భక్తులు తదితరులు పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడం జరిగింది.

# గాంధారిలో హనుమాన్ నామస్మరణతో మారుమోగిన ఆలయాలు



**గాంధారి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో హనుమాన్ ఆలయాలు గురువారం భక్తులతో కిక్కిరిసిపోయాయి. హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ ప్రాంగణాలు భక్తి భావంతో కళకళలాడాయి. "జై హనుమాన్" నినాదాలతో మండలమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.హనుమాన్ దీక్షలు స్వీకరించిన భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంజనీపుత్రుడికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయాలన్నీ సందడిగా మారాయి.పూజా కార్యక్రమాల అనంతరం వివిధ ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేశారు.ఇదిలా ఉండగా, మండలంలోని సీతాయిపల్లి గ్రామంలో రామసేన ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు ఆలయంలో పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి హనుమాన్ విగ్రహాన్ని ఊరేగించారు. భక్తులు నృత్యాలు చేస్తూ పాల్గొనడంతో గ్రామం ఉత్సాహభరితంగా మారింది. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇస్రోజీవాడి గ్రామంలో ఇందిరమ్మ గృహప్రవేశం

**కామారెడ్డి రూరల్ 2 ఏప్రిల్ ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో ఇందిరమ్మ గృహ పథకం కింద నిర్మించిన నూతన గృహానికి గృహప్రవేశ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఇల్లు సాంక్షన్ అయి విజయవంతంగా పూర్తి కావడంతో లబ్ధిదారుల కుటుంబం ఆనందోత్సాహాల మధ్య ఈ గృహప్రవేశ వేడుకను జరుపుకుంది. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో గూడెం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గృహప్రవేశాన్ని ప్రారంభించారు. ఇందిరమ్మ కమిటీ సభ్యుడు అశోక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఇంటిని సందర్శించిన అతిథులు డి సీ సి సెక్రెటరీ రవి పాటిల్ చింతల రవి తేజ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ ధర్మ గొని రాజ గౌడ్ గృహ నిర్మాణ నాణ్యతను పరిశీలించి, పథకం సక్రమంగా అమలవుతున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుదర్శన్ రావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు డీకే స్వామి, కనకంటి చిన్న సాయిలు,లోకోటి యమునాబాయి, కడారి మల్లేష్, కడారి మైపాల్, ఇతర కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమం ఆనందభరిత వాతావరణంలో కొనసాగింది.

అలాగే ఎంపీడీవో ఎఫ్‌సీబా రాణి గృహ నిర్మాణాన్ని తనిఖీ చేసి పథకం పారదర్శకంగా అమలవుతోందని తెలిపారు. ఏఈ రాము, గ్రామ పంచాయతీ సెక్రటరీ కల్పన తదితరులు కూడా పాల్గొని కార్యక్రమానికి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ పథకం పేద కుటుంబాలకు ఒక వరంలాంటిదని, ఇలాంటి పథకాల ద్వారా ఎన్నో కుటుంబాలు స్థిర నివాసాన్ని పొందుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి అర్హ కుటుంబానికి ఇల్లు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

గృహప్రవేశ వేడుకలో పూజా కార్యక్రమాలు, వేద మంత్రోచ్చారణల మధ్య ఇంటి ప్రవేశం నిర్వహించబడింది. అనంతరం అతిథులకు, గ్రామ ప్రజలకు ప్రసాదం పంపిణీ చేశారు. గ్రామ మహిళలు, యువకులు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఇందిరమ్మ ఇల్లు కల సాకారం కావడంతో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ గృహప్రవేశ కార్యక్రమం గ్రామంలో ఐక్యతను పెంపొందించి, పేదల అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషికి నిదర్శనంగా నిలిచింది. ఇస్రోజీవాడి గ్రామంలో ఈ కార్యక్రమం ప్రత్యేకంగా నిలిచిపోయేలా విజయవంతంగా ముగిసింది.



# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక

## -- ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా

రామారెడ్డి ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి)

రామారెడ్డి మండలంలోని 18 గ్రామ పంచాయతీల పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా గ్రామసభలు నిర్వహించడం జరిగింది. ముందుగా ప్రభుత్వ ఆదేశానుసారం

తెలంగాణ రాష్ట్ర గేయం జయ జయహో తెలంగాణ వినిపించడం, మరియు ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సందేశం చదివి వినిపించడం జరిగింది. తదుపరి గ్రామసభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అనగా రైతు భరోసా, రైతు బీమా, రైతు రుణమాఫీ, చేయూత పింఛన్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, మహాలక్ష్మి ద్వారా ఉచిత బస్ ప్రయాణం, 500 కే సిలిండర్ పంపిణీ, గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పంపిణీ, మొదలైన పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించడం జరిగింది. మరియు నూతనంగా ప్రవేశపెట్టే పథకాలు అనగా ప్రీ ప్రైమరీ స్కూల్, నుండి ఇంటర్మీడియట్ వరకు ఆల్పా హారం, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు, ఇంటర్మీడియట్ చదివే దివ్యాంగులైన విద్యార్థిని విద్యార్థులకు మోటార్ సైకిల్ పంపిణీ,పంటల సాగు, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం,వంటి విషయాలపై గ్రామ సభలో చర్చించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రంగంపేట గ్రామంలో కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ ,రంగంపేట గ్రామపంచాయతీలో పాల్గొనడం జరిగింది. మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ గ్రామసభ ప్రత్యేక అధికారిగా తమకు కేటాయించిన గ్రామాలలో హాజరు కావడం జరిగింది.

రామారెడ్డి గ్రామంలో..!

గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్ , గ్రామ వార్డు మెంబర్లు సమక్షంలో రైతు వేదిక ప్రాంగణంలో సభను నిర్వహించడం జరిగింది.మిగతా గ్రామాలలో మరియు గ్రామ సర్పంచులు ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులు మహిళలు రైతులు యువకులు , స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు గ్రామస్థాయి ఉద్యోగస్తులు పాల్గొనడం జరిగింది.



# పేదల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది

## ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి



**నిజామాబాద్ రూరల్ : ఏప్రిల్, 2 (ప్రజాజ్యోతి)**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ప్రజాపాలన సాగిస్తోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి అన్నారు. గురువారం డిచ్‌పల్లి మండలం మెంట్రాజ్ పల్లి గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక సర్పంచ్ ప్రవళిక-వినోద్ అధ్యక్షతన జరిగిన సభ రాష్ట్ర గీతంతో ప్రారంభమైంది.

గ్రామసభలో వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలు చదివి వినిపించగా, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. గ్రామంలో మంజూరైన 30 ఇందిరమ్మ ఇళ్లలో 26 ఇళ్ల నిర్మాణం పూర్తవడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే 75 మహిళా సంఘాలకు సుమారు రూ.4 కోట్లకు పైగా రుణాలు అందించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడి కళ్లలో ఆనందం నింపే దిశగా పనిచేస్తోందన్నారు. రెండవ విడతలో మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి అర్హులందరికీ లబ్ధి చేకూర్చుతామని హామీ ఇచ్చారు. మహిళా స్వావలంబన కోసం వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని, ఐకేపీ ద్వారా ఇళ్ల లబ్ధిదారులకు రుణాలు ఇవ్వడం అభినందనీయమన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు భద్రత కల్పిస్తున్నామని తెలిపారు. విద్య, వైద్యం రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, విశ్వవిద్యాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించడం వంటి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. తెలంగాణ యూనివర్సిటీలో రూ.90 కోట్లకు పైగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల తీరును ఆయన తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన బీఆర్ఎస్ ప్రజలను మోసం చేసిందని, కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక అనవసర విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

గ్రామ సర్పంచ్ ప్రస్తావించిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే, మెంట్రాజ్ పల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు అమృతాపూర్ గంగాధర్, ప్రధాన కార్యదర్శి పొలసాని శ్రీనివాస్, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు వాసు బాబు, కాంగ్రెస్ నాయకులు రాంచందర్ గౌడ్, అంబర్ సింగ్, ధర్మగౌడ్, ఆత్మ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సాయిలు, ఆనంద్, ఉప సర్పంచ్ సురేష్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రోగులు వేచి ఉండు గదిని ప్రారంభించిన డాక్టర్ రాజశ్రీ



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) ఏప్రిల్. 2**

ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆతాంగ్ డిచ్ పల్లి టోల్ ప్లాజా ప్రైవేట్ లిమిటెడ్ వారిచే నిర్మించబడిన రోగులు వేచి ఉండు గదిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టస్త్రర్ రాజశ్రీ, స్థానిక సర్పంచ్ చింతల కిషన్, ఉప సర్పంచ్ జరుగు రవి ప్రారంభించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సి.ఎస్.ఆర్ కింద పేషంట్ వెయిటింగ్ హాలును నిర్మించడం జరిగింది . ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ రాజశ్రీ మాట్లాడుతూ అతంగ్ టోల్ ప్లాజా ప్రైవేట్ లిమిటెడ్ వారు సామాజిక బాధ్యతగా విద్య వైద్య రంగాలకు ఇలా సహాయపడడం చాలా సంతోషకరమైన విషయం ఇలాగే ప్రతి కార్పొరేట్ సంస్థలు పేద ప్రజలకు సహాయ పడాలని కోరుచున్నాను. సుమారు 17 లక్షల విలువైన రోగులు వేచి ఉండు గదిని నిర్మించి ఇవ్వడం చాలా అభినందించవలసిన విషయం.గతంలో జిల్లాకు 26 లక్షల విలువ చేసే అంబులెన్స్ ఇవ్వడం జరిగింది. ఆ అంబులెన్స్ ఎంతోమంది పేద ప్రజల ప్రాణాలను కాపాడిందని కొనియాడారు. ఈ రోగులు వేచి ఉండు గదిలో ఒక టీ.వీ ని ఏర్పాటు చేసి ఆరోగ్య విద్య బోధించాలని సిబ్బందికి సూచించారు.ఇలాగే రోగులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని స్థానిక సిబ్బందికి సూచించారు. గతంలో ఆరోగ్య కేంద్రం ఇందలవాయికి కూడా సుమారు నాలుగు లక్షల విలువైన వైద్య పరికరాలు ఫర్నిచర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ షారోణ్ షైనీ క్రిస్టినా అతంగ్ డిచ్ పల్లి టోల్ ప్లాజా ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్టు మేనేజర్ వంశీధర్, కోఆర్డినేటర్ సతీష్ మూర్తి కిషోర్ రెడ్డి ఆరోగ్య విస్తరణధికారి వై.శంకర్, నాగరాజ్,ఆరోగ్య పర్యవేక్షకులు దేవపాల,రాజేందర్ ఆరోగ్య కార్యకర్తలు రేణుక,రోజా రాణి,ఆనంద్,గోపి పాల్గొన్నారు

# ఇందల్వాయి గ్రామ సభలో సందడి నెలకొంది

**ఇందల్వాయి (ప్రజా జ్యోతి): ఏప్రిల్. 2**

ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి గ్రామపంచాయతీలో గ్రామ సభఉత్సాహభరితంగా నిర్వహించడమైనది . ఈ సమావేశానికి గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు భారీగా హాజరై గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

గ్రామ సభల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్య, వైద్య సేవలు వంటి సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎమ్మార్వో బాలయ్యమాట్లాడుతూ, మనిషి జీవితంలో ఉద్యోగం, పెళ్లి, ఇల్లు అనే మూడు అంశాలు అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఉద్యోగం ద్వారా సంపాదన, పెళ్లి ద్వారా కుటుంబ స్థాపన జరుగుతుందని, అయితే ప్రతి ఒక్కరి కల అయిన సొంత ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం 'ఇందిరమ్మ ఇల్లు' పథకం ద్వారా రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.

సర్పంచ్, గ్రామ కార్యదర్శి ప్రభుత్వ పథకాల అమలు పరిస్థితిని వివరించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నామని ప్రజలు తెలిపారు. ఈ పథకాల వల్ల తమ జీవన స్థితి మెరుగుపడిందని ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామ సభ ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధికి దోహదపడే వేదికలుగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగమని గంగారం. కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు మోత్కూరు నవీన్ గౌడ్ స్పెషల్ ఆఫీసర్ గ్రామ అభివృద్ధి పాలకవర్గం వార్డు మెంబర్లు పాల్గొన్నారు



# గాంధారిలో ఉచిత వైద్య శిబిరం



**గాంధారి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సికింద్రాబాద్‌కు చెందిన యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో, సర్పంచ్ మమ్మాయి రేణుక-సంజీవ్ యాదవ్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సుమారు 400 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిపుణులైన వైద్యులు రోగులను పరిశీలించి తగిన చికిత్సపై సూచనలు అందజేశారు. పరీక్షల అనంతరం అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి శిబిరాలను తరచూ నిర్వహించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, పంచాయతీ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

# రూ.5 లక్షల ఎల్.ఓ.సి లెటర్ అందజేసిన ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి



**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 2 (ప్రజాజ్యోతి)**

నిరుపేదలకు అత్యవసర సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి అన్నారు. మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన దేగావత్ భారతి అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. శస్త్ర చికిత్స కోసం రూ.5 లక్షలు అవసరమని వైద్యులు సూచించడంతో, సంబంధిత ఎల్.ఓ.సి ను ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేద ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ వైద్య సహాయం అందిస్తోందన్నారు. ప్రతి అర్హుడికి సహాయం అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే అందించిన సహాయంతో బాధిత కుటుంబ సభ్యులు ఉపశమనం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామ అభివృద్ధి కొరకు..గామసభ

**ధర్పల్లి :ఏప్రిల్ /2 (ప్రజాజ్యోతి)**

నిజామబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో గురువారం సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా గ్రామ సభకు హాజరై గ్రామ ప్రజలందరికీ సంక్షేమ పథకాలను గురించి వివరించారు అందరం కలిసి ధర్పల్లి ని అభివృద్ధి చేయాలి అని అన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు, సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎజ్జ శ్రీకాంత్, సొసైటీ మాజీ చైర్మన్ చిన్నారెడ్డి, అబ్దుల్ హమీద్, వార్డు సభ్యులు కాంగ్రెస్ నాయకులు యువకులు పాల్గొన్నారు



# సిరికొండలో జై చిత్త హనుమాన్ జయంతి ఉత్సవాలు

**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 2 (ప్రజాజ్యోతి)**

సిరికొండ గోల హనుమాన్ దేవస్థానంలో జై చిత్త హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా, వైభవంగా కొనసాగుతున్నాయి. ఆలయ అర్చకుడు శ్రీకాంత్ శర్మ పంతులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలు భక్తి పరవశంతో నిండిపోయాయి. గ్రామం నలుమూలల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. గురువారం ఉదయం నిర్వహించిన పంచామృత అభిషేకం, సింధూర అలంకారం, ప్రత్యేక పూజలు అత్యంత శ్రద్ధాభక్తులతో సాగాయి. వేదమంత్రాల నడుమ జరిగిన ఈ పూజా కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మిక వాతావరణంలో ముంచెత్తాయి. ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకుని తమ కుటుంబాల శ్రేయస్సు కోసం ప్రార్థించారు.

ఈ సందర్భంగా అర్చకుడు శ్రీకాంత్ శర్మ పంతులు మాట్లాడుతూ... హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. భక్తుల సమక్షంలో ఆంజనేయ స్వామివారికి భక్తి శ్రద్ధలతో సేవలు అందించడం పుణ్యఫలదాయకమని తెలిపారు. అలాగే ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వచ్చిన భక్తులకు మహా



అన్నసత్రం ఏర్పాటు చేయడం విశేషంగా నిలిచింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అన్నెల దేవి చిన్న రాజన్న, అన్నెల దేవి పండరి, బాడాల గంగాధర్, కొడిగెల శంకర్, ఎన్నం గంగయ్య, గాండ్ల దాసు, ఎన్నం రాజారెడ్డి, అన్నెల దేవి లింగం, గాండ్ల నడిపి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టబడి ఉంది

## మానాల మోహన్ రెడ్డి.



**కమ్మర్ పల్లి ఏప్రిల్ 2,ప్రజా జ్యోతి.**

కమ్మర్ పల్లి మండలం హాస కొత్తూరు, చౌట్ పల్లి గ్రామాల గ్రామ సభలలో రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి పాల్గొని అయన మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తప్ప ఆ తర్వాత ఈ ప్రభుత్వం (కాంగ్రెస్ ) ఏర్పడ్డ వరకు రేషన్ కార్డు ఇవ్వలేదని,పిల్లలకి పిల్లలు పుట్టినా కూడా గత ప్రభుత్వం రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. ఈ ప్రభుత్వం అడిగిన అందరికీ రేషన్ కార్డు ఇచ్చి ఇంకా రానివారికి అప్లై చేస్తే అందరికీ రేషన్ కార్డు ఇచ్చి సన్న బియ్యం పంపిణీ చేస్తుంది. జీరో కరెంట్ బిల్ ప్రతి గ్రామంలో అమల్లో ఉంది చాలామంది నిరుపేదలకు ఊరటను ఇచ్చింది. ఉచిత బస్సు ఆడవారికి ఎక్కడికి వెళ్లాలన్నా రూపాయి ఖర్చు లేకుండా ప్రయాణాలు చేస్తున్నారు బస్సులు తక్కువ ఉన్నాయని ఆర్మూర్ బస్ డిపో కి 36 బస్సులు నూతన బస్సులు వచ్చాయి. అత్తకు 4000 కోడలికి 2000 పెన్షన్ రేషన్ కార్డు ఉంటేనే ఇవ్వడం జరుగుతుంది కాబట్టి రేషన్ కార్డు కంప్లీట్ అయింది కాబట్టి 200000 కొత్త పెన్షన్లకి ప్రభుత్వం క్లీనర్స్ కూడా ఇచ్చింది అర్హత ఉన్న అందరికీ పెన్షన్లు కచ్చితంగా ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు చౌట్ పల్లి గ్రామంలో 39 ఇంద్రరమ్మా ఇండ్లు ఇవ్వడం జరిగింది. ఎలక్షన్ల వరకు మాత్రమే పార్టీలు ఎలక్షన్స్ తర్వాత అందరూ ఒకటిగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలి అని అన్నారుఈ కార్యక్రమం కమ్మర్పల్లి మండల స్థాయి అధికారులు కమ్మర్పల్లి మండల ప్రజాప్రతినిధులు వివిధ గ్రామ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# సిరికొండలో ప్రజాపాలన ప్రగతి గ్రామసభ

## ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు లాభాలు: ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ అంధాన్

**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 2 (ప్రజాజ్యోతి)**

సిరికొండలో ప్రజాపాలన ప్రగతికి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామసభను నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ అంధాన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు లాభసాటి పంటల వైపు మొగ్గు చూపాలని సూచించారు. ముఖ్యంగా ఆయిల్ ఫామ్ పంట సాగు ఖర్చు తక్కువగా ఉండి లాభాలు ఎక్కువగా వస్తాయని తెలిపారు. రైతులు ఆధునిక పద్ధతులను అనుసరించి ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు.

గ్రామాభివృద్ధికి ప్రజలందరూ ఐక్యంగా సహకరించాలని పిలుపునిచ్చిన ఆయన... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజాపాలన ప్రగతి కార్యక్రమాన్ని 99 రోజుల పాటు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయి సమస్యలకు త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

సిరికొండ మండలంలో దాదాపు 1100కు పైగా మహిళా సంఘాలు ఉన్నప్పటికీ వారికి సమావేశాలు నిర్వహించేందుకు ప్రత్యేక మహిళా భవనం లేకపోవడం బాధాకరమన్నారు. మహిళలు వ్యక్తం చేసిన ఈ సమస్యను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



గ్రామసభలో పలువురు గ్రామస్థులు గ్రామపంచాయతీ పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తారు. పర్మిషన్ తీసుకున్న తరువాత ఇండ్లు నిర్మాణంలో నిబంధనలు పాటించడం లేదని, రహదారులు ఇరుకుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణానికి ముందు సంబంధిత శాఖలు సరైన కొలతలు నిర్ధారించాల్సిన అవసరం ఉందని సూచించారు.

ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి నాగోరావు, సర్పంచ్, ఉపసర్పంచ్ గ్యామ శోభన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేగం సాయన్న, వార్డు సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అలాగే వ్యవసాయ, ఆరోగ్య, విద్యుత్, రెవెన్యూ, ఆర్టీసీ, అటవీ శాఖల అధికారులు హాజరై తమ శాఖల పనితీరును వివరించారు.

# ఎం పి ఓ అరుణ్ కుమార్ ను నిలదీసిన గ్రామస్తులు

**అధికారులు లేని సమావేశం ఎందుకు అని నిలదీసిన నాయకులు రాజవర ప్రసాద్ , పెద్ద కొండలరావు ఇతరులు**

**అటవీ శాఖ అధికారులు మిషన్ భగీరథ అధికారులతో పాటు ఇతర శాఖ అధికారుల తీరు సరిగలేదు**

**నిలదీతలు నిరసన మధ్య గ్రామసభ**

**బోధన్ ప్రజా జ్యోతి**

నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రంలో జరిగిన గ్రామసభలో ఎం పి ఓ అరుణ్ కుమార్ ను గ్రామస్తులు నిలదీయడం జరిగింది, కొన్ని శాఖలకు చెందిన అధికారులు గైర్హాజర్ అవడంతో సమావేశం ఎందుకని మా సమస్యలు ఎవరికి చెప్పాలంటూ గ్రామస్తులు ఎంపీఓపై నిలదీతల వర్షం కురిపించారు, అటవీ శాఖ అధికారులు గ్రామంలోని అటవీ భూములను, ఇతర భూములను పనికి రాకుండా చేశారని అశ్రద్ధ చేస్తున్నారని దీనివల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు రాజ వరప్రసాద్ తోపాటు పెద్ద కొండలరావు తో పాటు పలువురు అన్నారు. మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం గ్రామ ప్రజల పలితా శాపంగా మారుతుందని రాజ వరప్రసాద్ తో పాటు గ్రామస్తులు తెలిపారు. మిషన్ భగీరథ ట్యాంకులు వాటర్ ఫుల్ ఇబ్బందులు ఎదురవుతున్నాయని దీనిపై చర్య తీసుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టు వివరిస్తున్నారని ఇలాంటి అధికారాలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామంలో డ్రైనేజీల పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందని డ్రైనేజీలు తీయటం లేదని అన్నారు. గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గ్రామపంచాయతీ కార్మికుడు కత్తి గంగారం మృతి చెందినప్పటికీ ఆయనకు జిపి నుంచి ఎలాంటి ఆర్థిక సహాయం చేయకపోవడం విడ్డూరమని అన్నారు. ఏది ఏమైనా గ్రామంలో జరిగిన గ్రామసభ మాత్రం నిలదీతలు మధ్య, హోరుగా, జోరుగా కొనసాగింది. ఈ సందర్భంగా రుద్రులు ఎస్సై సాయన్న వచ్చి ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని మద్యం తాగి వాహనాలు నడపరాదని అన్నారు. కారు నడిపేవారు కచ్చితంగా సీటు బెల్టు ధరించాలని అన్నారు.



# రెంజల్ మండలంలో గ్రామ సభల సందడి.

## సమస్యలను విన్నవించిన ప్రజలు

రెంజల్, ఏప్రిల్ /02 (ప్రజా జ్యోతి):

రెంజల్ మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీలలో గ్రామ సభలు ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. ఈ సమావేశాలకు గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యువకులు భారీగా హాజరై గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

గ్రామ సభల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్య, వైద్య సేవలు వంటి సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ కవిత మాట్లాడుతూ, మనిషి జీవితంలో ఉద్యోగం, పెళ్లి, ఇల్లు అనే మూడు అంశాలు అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఉద్యోగం ద్వారా సంపాదన, పెళ్లి ద్వారా కుటుంబ స్థాపన జరుగుతుందని, అయితే ప్రతి ఒక్కరి కల అయిన సొంత ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం 'ఇందిరమ్మ ఇల్లు' పథకం ద్వారా రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలు పరిచే విధానాన్ని వివరించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నామని ప్రజలు తెలిపారు. ఈ పథకాల వల్ల తమ జీవన స్థితి మెరుగుపడిందని ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామ సభలు ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధికి దోహదపడే వేదికలుగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచులు లచ్చావర్ సుహాసినినితిన్, ఉప సర్పంచ్ ఏకార్ పాషా, సర్పంచులు యోగేష్, జుబేరుద్దీన్, గయాసుద్దీన్, జ్యోతికార్తీక్ యాదవ్, తెలంగాణ శంకర్, లలితహనుమాడ్లు, మాదవిసాయిలు, మల్లేష్, సవితనరేష్, ధనుంజయ్,సుమలత జాదవ్, అశోక్ రాథోడ్,భానుచందర్, విజయ్, దనూరి నర్సవ్వ,గ్రామాల ఉపసర్పంచులు,గ్రామ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ పాలకవర్గలు,తదితరులు పాల్గొన్నారు



# ప్రజా పాలన సభలు విజయవంతం





## -ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
## -గ్రామాల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం కీలకం
## -ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగాగురువారం నాగర్ కర్నూల్ పట్టణతో పాటు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన గ్రామ-పట్టణ సభలు విజయవంతమయ్యాయి.ప్రజా పాలన -ప్రగతిప్రణాళికలో అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణకు వివిధ గ్రామాలలో మంచి ఆదరణలభించింది.గ్రామ సర్పంచులు,ఉప సర్పంచులు వార్డ్ సభ్యులు గ్రామ ప్రజల భాగస్వామ్యంతోఏర్పాటు చేసిన గ్రామ-పట్టణ సభలు గ్రామాలలోఅభివృద్ధికి ఎంతో సహాయ పడుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం,అధికారులు,ప్రజా ప్రతినిధులు భావిస్తున్నారు.గ్రామాలలో పట్టణాలలో చేపట్టేఅభివృద్ధి పనులు,ప్రభత్వ పథకాల అమలు ప్రజల సమస్యల పరిష్కారంపై గ్రామ సభలలో అధికారులు,సర్పంచులు విస్తృతంగా చర్చించిప్రజల సమస్యలను తెలుసుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గ్రామ సభలలో నిర్ణయించారు.ప్రజా పాలన గ్రామ సభలలో భాగంగా నాగర్ కర్నూల్ నియోజకవర్గం లోని తెల్కపల్లి మండలం కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి గారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలు,అభివృద్ధి అవసరాలు,స్థానిక మౌలిక సదుపాయాలపై చర్చించారు.కాలనీలలో రోడ్లు,డ్రైనేజీ,తాగునీరు,వీధి దీపాలు వంటి అంశాలపై ప్రజల నుండి అభిప్రాయాలు సేకరించిఅనంతరం మండల కేంద్రంలోని సింగల్ విండోకార్యాలయంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యేపీరంభించారు.ఈ సందర్భంగా రైతులు,సంఘ ప్రతినిధులు,స్థానిక నాయకులు,అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్ర శేఖర్ ,ఉప సర్పంచ్ శ్రీనివాసులు ,మాజీ సింగల్ విండో వైస్ చైర్మన్ యాదయ్య ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ ,ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు, వార్డ్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మునిసిపల్ కౌన్సిలర్ల సమావేశం

## తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ టూరిజం పర్యటక పురావత్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**కొల్లాపూర్ ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి**

మునిసిపల్ పట్టణ కేంద్రంలో ఉన్న మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం రోజు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షతగా కొల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి సత్యం. అధ్యక్షత నిర్వహించి న కార్యక్రమానికి.రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు.నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్. కొల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ యాదగిరి. కొల్లాపూర్ తసిల్దార్. ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కౌన్సిల్ సమావేశంలో వార్డు కౌన్సిలర్లు తమ వార్డులో ఉన్న సమస్యలపై ప్రస్తావించారు.అందులో భాగంగా 10వ. వార్డు కౌన్సిలర్ బోరెల్లి మహేష్ మాట్లాడుతూ. మా వార్డు దళిత వార్డు మా వార్డు పై సానుకూలంగా స్పందించి వార్డు అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను కేటాయించి వార్డు అభివృద్ధి కి కృషి చేయాలని కోరారు.
వార్డులో ప్రధానంగా తాగునీటి సమస్య మరియు ఎస్సి కమ్యూనిటి హాలు, మైనార్టీ కమ్యూనిటి హాలు చెన్నకేశవ స్వామి ఆలయ నిర్మాణము మరియు ఒపెన్ జిమ్ పార్కు సీసీ రహదారులు సైడ్ డ్రనేజ్ లు వృధ్యాప ఫించన్లు, వితంతువు ఫించన్లు 11కె విద్యుత్ సమస్య ఒక ట్రాన్స్ఫార్మర్ ని ఏర్పాటు చేయాలని వికలాంగులకు ఆసరా నిలవాలని కోరారు మంత్రి జూపల్లి కృష్ణారావు రావు మాట్లాడుతూ. కొల్లాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం టూరిజం నిధుల నుండి ఇప్పటికే 18 కోట్ల 25 లక్షలు మంజూరు చేయడం జరిగింది. గత 7 సంవత్సరాలుగా మరుగున పడిన కొల్లాపూర్ మున్సిపల్ భావన నిర్మాణనికి 3 కోట్లు బండయ్య గుట్ట దగ్గర కల్యాణ మండపానికి 3 కోట్లు మినీ స్టేడియం అభివృద్ధి కోసం 4 కోట్లు చుక్కాయిపల్లి మినీ ట్యాంక్ బండ్ కోసం 6 కోట్లు శమి వృక్ష దుర్గా దేవి ఆలయం నిర్మాణానికి 1 కోటి రూపాయలు అంబేద్కర్ జంక్షన్ మరియు అల్లూరీ సీతారామరాజు జంక్షన్ నిర్మాణా అభివృద్ధికి కృషి చేస్తున్నామని, కొల్లాపూర్ మున్సిపాలిటీ ని ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీ గా తీర్చిదిద్దే కార్యక్రమం చేస్తున్నామని అందుకు గాను ఎన్జీవోలను కలుపుకొని కొల్లాపూర్ మున్సిపాలిటీ ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని జిల్లాలో కొల్లాపూర్ మున్సిపాలిటీ ని అభివృద్ధి లో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో కొల్లాపూర్ మున్సిపల్ కౌన్సిలర్లు 8వ. వార్డు కౌన్సిలర్ అన్వర్ పాషా .13 వార్డు కౌన్సిలర్ వంగ అనూష రాజశేఖర్ గౌడ్. 4వ.వార్డు కౌన్సిలర్ ఖాదర్ పాషా. 19వ.వార్డు కౌన్సిలర్ కటమోని లహరి వేణుగోపాల్ గౌడ్,15 వ. వార్డు కౌన్సిలర్ నరసింహ. 16వ. వార్డు కౌన్సిలర్ పెబ్బేటి శేఖర్ గంగపుత్ర గారు, 17వ. వార్డు కౌన్సిలర్ కర్నె శివ,11వ.వార్డు కౌన్సిలర్ గుండ్రాతి స్వప్న శిల్ప కిరణ్ తేజ గౌడ్. 2వ.వార్డు కౌన్సిలర్ బింగి జయలక్ష్మీ మహేష్. పాల్గొన్నారు

# జడ్చర్లలో న్యాయవాదుల నూతన నాయకత్వానికి ఘన సన్మానం

**జడ్చర్ల, ఏప్రిల్ 02, ప్రజా జ్యోతి**

జడ్చర్ల పట్టణంలో న్యాయవాదుల సంఘ చరిత్రలో ఒక విశిష్ట ఘట్టంగా నిలిచే కార్యక్రమం గురువారం అత్యంత ఘనంగా జరిగింది. జడ్చర్ల అడ్వకేట్ బార్ అసోసియేషన్‌కు ఇటీవల ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను జడ్చర్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించడం ద్వారా న్యాయ వృత్తికి ఉన్న గౌరవాన్ని మరింతగా ప్రతిబింబించారు. ఈ కార్యక్రమం కేవలం ఒక సన్మాన కార్యక్రమంగా కాకుండా, న్యాయవాదుల సమాఖ్యలో ఐక్యత, సేవాభావం, బాధ్యతాయుత నాయకత్వం వంటి విలువలను ప్రతిష్ఠాత్మకంగా ప్రతిఫలింపజేసిన సందర్భంగా నిలిచింది. ఈ సందర్భంగా బార్ కౌన్సిల్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన యాదిరెడ్డి గారిని, వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన అబ్దుల్ కరీం, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నల్ల రాములు గారిని, కోశాధికారిగా బాధ్యతలు చేపట్టిన పాండు కుమార్ , జాయింట్ సెక్రటరీగా నియమితులైన లక్ష్మీనారాయణ, గ్రంథాలయ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన సాహితి రెడ్డి, స్పోర్ట్స్ సాంస్కృతిక కార్యదర్శిగా ఎన్నికైన హాజీ రావుఫ్ ప్రత్యేకంగా సత్కరించారు. అదేవిధంగా ఈసీ సభ్యులుగా ఎన్నికైన విజయలక్ష్మి, శేష సాహిని, తిరుపతయ్య ను కూడా ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ నూతన కమిటీ సభ్యులు తమ కర్తవ్యపరమైన దృక్పథంతో, పారదర్శకతతో కూడిన పరిపాలనతో జడ్చర్ల ప్రాంతంలో న్యాయ సేవలను మరింత ప్రజలకు చేరువ చేయాలని సంకల్పించారు. న్యాయ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించడం, యువ న్యాయవాదులకు మార్గదర్శకత్వం అందించడం, సమాజానికి న్యాయం అందించే ప్రక్రియను వేగవంతం చేయడం వంటి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఈ కమిటీ సిద్ధంగా ఉందని వారు స్పష్టం చేశారు.



ఈ కార్యక్రమం జడ్చర్ల అడ్వకేట్ బార్ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించబడగా, ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖులు కొత్త కమిటీ సభ్యులను ప్రోత్సహిస్తూ వారికి వ్యక్తిగతంగా అభినందనలు తెలియజేశారు. జడ్చర్ల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సుల్తాన్, ఉపాధ్యక్షులు తెలుగు శేఖర్ , శ్రీధర్, డేవిడ్, రఘు, పర్వతాలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ మద్దతు తెలియజేశారు. ప్రతి కమిటీ సభ్యుడికి ప్రత్యేక గుర్తింపుతో సన్మానం చేయడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. న్యాయవాదుల సంఘం మరింత సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా పనిచేయాలనే లక్ష్యంతో ఈ నూతన కమిటీ ముందుకు సాగుతుండడం పట్ల అందరూ హర్షం వ్యక్తం చేశారు. యువ న్యాయవాదులు ఈ నాయకత్వాన్ని ఆదర్శంగా తీసుకుని న్యాయ సేవలో తమ వంతు పాత్ర పోషించేందుకు ఉత్సాహం కనబరిచారు. మొత్తం మీద, ఈ సన్మాన కార్యక్రమం జడ్చర్ల న్యాయవాదుల సమాఖ్యకు ఒక కొత్త ఊపిరిని నింపినదిగా, సమాజానికి సేవ చేయాలనే తపనతో కూడిన నాయకత్వాన్ని ప్రోత్సహించినదిగా నిలిచింది. నూతన కమిటీ ఆధ్వర్యంలో న్యాయ వ్యవస్థ మరింత శక్తివంతంగా, ప్రజలకు చేరువగా మారుతుందనే ఆశాభావం కార్యక్రమంలో ప్రతిధ్వనించింది.

## భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

గద్వాల ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి ప్రతినిధి):భూభారతి,ఇతర దరఖాస్తులను పెండింగ్ లో ఉంచవద్దని,త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు.గురువారం గద్వాల పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంతో పాటు తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రతి సోమవారం ప్రజావాణికి కూడా వివిధ భూ సమస్యలపై ప్రజలు పెద్ద ఎత్తున వినతిపత్రాలు ఇస్తున్నారని,మండల స్థాయిలోనే రెవెన్యూ అధికారులు వివిధ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు.ఇనాం కేసులకు సంబంధించి ఎప్పటికప్పుడు హియరింగ్ చేస్తూ ఓఆర్ సి ఇవ్వాలన్నారు.అనంతరం కలెక్టర్ గద్వాల తహసిల్దార్ కార్యాలయంలోని సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు.సెన్సస్ కార్యకలాపాలు,ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ వేగవంతం కావాలన్నారు.అలాగే ఆయా కార్యాలయాల్లోని పలు విభాగాలను సందర్శించి పాత ఫైల్స్ ను క్లియరెన్స్ చేయాలని 99 రోజుల కార్యక్రమంలో ఆదేశించినప్పటికీ అలాగే ఉంచడం సరికాదన్నారు.పాత ఫర్నిచర్ ను తొలగించి కార్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.అనంతరం భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా గురువారం బాధ్యతలు చేపట్టిన కృష్ణ తో పాటు ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాగరాజు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ పర్యటనలో ఆర్డీవో శ్రీనివాసరావు,గద్వాల తహసిల్దార్ హరికృష్ణ,ఉప తహసిల్దారు శివకుమార్,ఇతర అధికారులు,తదితరులు ఉన్నారు.

